GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 18-8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

- భారీ వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తోన్న మూసీ నది
- రుద్రవెల్లి-జూలూరు, సంగెం-బొల్లెపల్లి లోలెవల్ బ్రిడ్జీ మీదుగా పరవళ్లు
- నిలిచిన బీబీనగర్, భువనగిరి, చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి మండలాల ప్రజల రాకపోకలు
- హైలెవల్ బ్రిడ్జీలకు మోక్షం లభించేనా?




# వరదొచ్చిందంటే..
# గుండెల్లో దడ

వానాకాలం వచ్చిందంటే చాలు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల గుండెల్లో దడ మొదలవుతుంది. హైదరాబాద్‌నగరంతోపాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసిన పక్షంలో... రాత్రికి రాత్రే మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. వరద ఉధృతి పెరిగినప్పుడల్లా జిల్లాలోని పలు మండలాలకు రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతాయి. ఉదయం లేచి వేరే గ్రామానికి వెళ్దామంటే మూసీ ప్రమాదకరంగా పారుతూ కన్పిస్తుంది.

2లో

# రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్లకు లేదు

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే నీపై రాళ్ల దాడి చేస్తారు..
- రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే వచ్చిన నిధులను నేను తెచ్చానని జబ్బలు చరుచుకుంటున్నావు...
- అవినీతి చేసే అధికారులు నియోజకవర్గంలో ఉండొద్దనే సాహసం రాజ్ గోపాల్ రెడ్డిది..
- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సంస్థాన్ నారాయణపూర్ మండల నాయకుల హెచ్చరిక...



# డిజిటల్ అరెస్టులపై అవగాహనఎక్కడ?

- వరుస సైబర్ మోసాలబారిన పడుతున్న సీనియర్ సిటిజన్స్
- పోలీసులు, కోర్టులంటూ సైబర్‌నేరగాళ్ల వాట్సాప్ కాల్స్
- డిజిటల్ అరెస్టు చేశామంటూ బెదిరింపులు
- ఖాతాల్లోని సేవింగ్స్, ఎఫ్‌డీలు బదలాయించుకొని సైలెంట్
- అవగాహన కార్యక్రమాలు నిర్వహించని పోలీసులు, సర్కార్

# వరదొచ్చిందంటే.. గుండెల్లో దడ

**యాదాద్రి :** ఎగువన కురిసిన వర్షాలకు మూసీ వాగులు పొంగిపొర్లుతున్నాయి. చౌటుప్పల్ మండలం నేలపట్ల వద్ద ఈ నెల 8వ తేదీన ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ కాలువపై నుంచి కారు వెళ్లలేక చిక్కుకుంది. ఈకారులో ఇద్దరు చిన్నారులతోపాటు ఏడుగురు వ్యక్తులు ఉన్నారు. వారు వెంట నే అప్రమత్తమై 100కు డయల్ చేయడంతో పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకొని తాడు సహాయంతో వారిని ఒడ్డుకు చేర్చారు. ఈ నెల నాలుగో తేదీన వలిగొండ మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నలుగురు పశువుల కాపరులు మూసీ వాగులో చిక్కుకున్నారు. వీరు కూడా 100కు డయల్ చేయడంతో వెంటనే రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపట్టి..., వీరిని బయటకు తీసుకొచ్చిన విషయం విధితమే. వ్యవసాయ పనులు చేసేవారితోపాటు పశువుల కాపరులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. జిల్లాలోని బీబీనగర్ మండలం రుద్రవెల్లి-జూలూరు లోలెవల్ బ్రిడ్జీ మీదుగా భూదాన్‌పోచంపల్లి, చౌటుప్ప ల్ మండలాలకు వెళ్లే పరిస్థితి ఉండదు. అదేవిధంగా వలిగొండ మండలం సంగెం-బొల్లెపల్లి బీమలింగం క త్వ మీదుగా భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్ మం డలాలకు దారులు మూసుకుపోతాయి. జిల్లాయంత్రాంగం భారీకేడ్‌లను ఏర్పాటుచేస్తుంది. దీంతో వీరంతా వర్షాకాలంలో సుదూర ప్రయాణాలు చేయా ల్సి వస్తోంది. దశాబ్దాలుగా ఈ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారు. మూసీ నదిపై ప్రస్తుతం లోలెవల్ బ్రిడ్జీలు ఉన్నాయి. భారీ వర్షాలు కరిసిన పక్షంలో బ్రిడ్జీపై నుంచి మూసీ పరవళ్లు తొక్కుకుంటూ ముందుకు సాగుతుంది. దీంతో వరద ఉధృతి తగ్గే వరకూ పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోవాల్సిందే. హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి-జూలూరు బ్రిడ్జీ నిర్మాణానికి మోక్షం లభించడంలేదు. 2016లో ప్రస్తుతం ఉన్న లోలెవల్ బ్రిడ్జీ పక్కనుంచి హైలెవల్ బ్రిడ్జీని నిర్మించేందు ఈ నిధులతో 20మంది రైతుల వద్ద 2.04ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించడమే కాకుండా..., కొన్ని పిల్లర్ల వరకు అసంపూర్తిగా నిర్మాణాలు చేపట్టింది. ఏడు సంవత్సరాలుగా పిల్లర్ల స్థాయిలోనే పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రభుత్వం మరోసారి అదనంగా మరో రూ.10.80కోట్లు మంజూరు చేసింది. అయితే పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూసీ ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. జిల్లాలోని వలిగొండ మండలం సంగెం వద్ద భీమలింగం కత్వను పరిశీలించారు. ఈ ప్రాంతంలోని లోలెవల్ బ్రిడ్జీల స్థానంలో హైలెవల్ బ్రిడ్జీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు సీఎం హామీతో తమ కష్టాలు తీరి, వర్షాకాలంలోనూ తాము మూసీ నదిపై నుంచి రాకపోకలు సాగిస్తామని ఆశతో ఉన్నారు. ఈ ప్రాంత ప్రజల తిప్పలు ఎప్పటివరకు తీరేనా అని ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి చొరవతో..: ముఖ్యమంతి ఎనుముల రేవంత్‌రెడ్డి గత సంవత్సరం నవంబరులో వలిగొండ మండలం సంగెం బ్రిడ్జీ వద్ద చేపట్టిన మూసీ పునరుజ్జీవం పాదయాత్ర చేపట్టారు. స్థానిక ప్రజలు మూసీ కాలుష్యంతో పడుతున్న ఇబ్బందులను, మూసీ ప్రక్షాళన అవశ్యకతను వివరించారు. ఈ ప్రాంతంలోని వివిధ కులవృత్తులు, రైతులతో మమేకమయ్యారు. సంగెం వద్ద వాహనం నుంచి మూసీ పరివాహక ప్రాంత ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మూసీ ప్రక్షాళన ఒక సంకల్పంతో చేపట్టామని, ఎవరు అడ్డుపడ్డా చేస్తామని ప్రకటించారు. మూసీ నది ఉప్పొంగినప్పుడు సంగెం-వలిగొండ, జూలూరు-పెద్దరావులపల్లి అండర్ బ్రిడ్జీలు మునిగిపోవడంతో భువనగిరి, బీబీనగర్, చౌటుప్పల్, వలిగొండ మండలాలకు రాకపోకలు నిలిచిపోతాయని, ఈ ప్రాంతంలో నూతనంగా ఫ్లైఓవర్ బ్రిడ్జీలు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విన్నవించారు. దీనిపై సీఎం స్పందిస్తూ ఈ ప్రాంతంలో నిర్మించాల్సిన బ్రిడ్జీలపై పూర్తిస్థాయి నివేదికను అందించాలని, వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు సంబంధిత అధికారులు బ్రిడ్జీ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదించారు. హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణంకోసం రూ.45కోట్ల అంచనాలు రూపొందించారు. రాష్ట్ర రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్లు భవనాల శాఖ కింద ప్రభుత్వం అదనపు గ్రాంట్ కింద నిధులు మంజూరుచేసింది. బ్రిడ్జీ నిర్మాణంపై డీపీఆర్ పూర్తయిందని, పనులు ప్రారంభించనున్నట్టు అర్అండ్‌బీ అధికారులు వెల్లడించారు.

# డిజిటల్ అరెస్టులపై అవగాహనఎక్కడ?

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వృద్ధులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్‌లతో బెదిరింపులకు పాల్పడుతూ లక్షల రూపాయలు కాజేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్‌లలో నకిలీ పోలీసులు, నకిలీ సుప్రీంకోర్టుల సెట్టింగ్‌లు వేసి మరీ హెచ్చరికలు జారీ చేస్తూ వృద్ధుల సేవింగ్స్ ఖాతాలతో పాటు ఎఫ్‌డీలను సైతం విత్‌డ్రా చేయించి తమ అకౌంట్లలో బదిలీ చేయించుకుంటున్నారు. రెండు గంటల్లో సిమ్ కార్డు బ్లాకింగ్, మనీలాండరింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర నేరాల పేరు చెబుతూ బెదిరింపులకు దిగుతున్నారు. ఒకటి రెండు కాదు ఏకంగా కోట్ల రూపాయలు డిజిటల్ అరెస్ట్‌లతో అమాయకుల నుంచి నేరగాళ్లు వసూలు చేస్తుండటం ఆందోళన కల్గిస్తోంది. ఇలాంటి ఘటనలను నిలువరించేందుకు సీనియర్ సిటిజన్స్‌తో విస్తృతంగా అవగాహన తీసుకొచ్చే కార్యక్రమాలు చేయాల్సిన అవసరముంది. దీనికి కమ్యూనిటీ పోలీసింగ్‌ను ఉపయోగించుకొని ఆయా కాలనీలు, బస్తీలలలో ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన పోలీసులు ఆ విషయాన్ని విస్మరిస్తున్నారనే విమర్శలున్నాయి. విలువలతో కూడిన జీవితం గడిపి వృద్ధాప్యంలో కేసులు, పోలీసులు అని చెప్పేవరకు వారిలో భయం నెలకొంటుంది, దానికి తోడు కోర్టుల పేర్లను కూడా సైబర్‌నేరగాళ్లు ఉపయోగిస్తుండటంతో మరింత భయంతో వృద్ధులు వణికిపోతున్నారు. ప్రతి నెల ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలోనే డిజిటల్ అరెస్ట్‌కు సంబంధించిన 10 నుంచి 15 కేసుల వరకు నమోదువుతున్నాయి. అందులో బాధితులు చాల వరకు వృద్ధులే ఉంటున్నారు. అలాంటి వారి నుంచే ఎక్కువ మొత్తంలో డబ్బును సైబర్‌నేరగాళ్లు కాజేస్తున్నారు. వృద్ధులలో డిజిటల్ అరెస్ట్‌లు, నకిలీ కేసులు, నకిలీ పోలీసులు, కోర్టులకు సంబంధించిన చర్చ జరుగాలి, అందుకు ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్‌లో అవగాహన తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. గ్రీన్‌హిల్స్ కాలనీలో నివాసముండే రిటైర్డు ఉద్యోగికి గత నెల 24వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి తాను టెలికమ్యూనికేషన్ డిపార్టుమెంట్ నుంచి మాట్లాడుతున్నానంటూ ఫోన్ చేశాడు. మీ ఫోన్ నెంబర్ దుర్వినియోగం అయ్యిందని దీనికి సంబంధించిన బెంగుళూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యిందని, అందుకు సంబంధించి మీతో పోలీసులు మాట్లాడుతారంటూ ఇద్దరు నకిలీ పోలీసులతో మాట్లాడించాడు. సాదత్ ఖాన్ అనే వ్యక్తిని హ్యూమన్ ట్రాఫిక్ కేసులో అరెస్ట్ చేశాం, ఆయన కంబోడియా, మయన్మార్, ఫిలిప్పీన్ దేశాలకు అక్రమ పద్ధతిలో మనుషులను రవాణా చేస్తున్నాడు. ఆ కేసు విచారణలో మీ పేరు కూడా బయటకు రావడంతో బెంగుళూరు, ఢిల్లీలో సీబీఐ కేసులు నమోదు చేసిందని, దీనిపై మిమ్మల్ని అరెస్ట్ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చిందని భయపెటెట్టించారు. సుప్రీంకోర్టు జడ్జి ముందు మిమ్మల్ని వీడియో కాల్‌లో మాట్లాడిస్తామంటూ ఫేక్ సుప్రీంకోర్టు జడ్జిని క్రియేట్ చేసి అతనితో మాట్లాడించారు, మీ బ్యాంకు ఖాతాలు అసెస్‌మెంట్ చేయాలి.

# చైతన్యపురిలో స్పా సెంటర్లపై దాడులు.. 40 మందికిపైగా అరెస్టు

హైదరాబాద్: హైదరాబాద్‌లో చైతన్యపురిలో స్పా సెంటర్లపై పోలీసులు దాడులు నిర్వహించారు. వాసవీ కాలనీ, కొత్తపేట, నాగోల్, సాయినగర్, అల్కాపురిలో అక్రమంగా నడుస్తున్న ఎనిమిది స్పా సెంటర్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 40 మందికిపైగా అదుపులోకి తీసుకున్నారు. స్పా నిర్వాహకులు, మేనేజర్లు, సిబ్బంది, కస్టమర్లు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. మరికొందరు స్పా యజమానులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం అమీర్‌పేటలోని ఎంఎస్ బ్యూటీ సెలూన్ అండ్ స్పా సెంటర్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించి ఆరుగురు యువతులు, విటుడితో పాటు సబ్ ఆర్గనైజర్ ఉషశ్రీని ఆరెస్ట్ చేశారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డుకు చెందిన.. యాప్రాల్ జ్యోతి, ఉషాశ్రీలు అమీర్‌పేటలోని శాంతి నిలయం అపార్ట్‌మెంట్‌లో స్పా సెంటర్ నిర్వహిస్తున్నారు. ఇందులో గత కొంత కాలంగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. దీంతో ఆరుగురు యువతులు, చాంద్రాయణగుట్టకు చెందిన విద్యార్థి షేక్ రహీంలను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

# సింగూర్ ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా .

**సంగారెడ్డి జిల్లా :** డ్యామ్ సురక్షితత పై ప్రత్యామ్నాయ మార్గాలను , మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ ఈ పొచ్చా మల్లు, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న 31,968 క్యూసెక్కుల వరద దృష్ట్యా, సింగూర్ ప్రాజెక్ట్ నుండి దిగువకు 43,634 క్యూసెక్కుల వరదను ఐదు గేట్ల ద్వారా విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. డ్యామ్ సేఫ్టీ కమిటీ సూచనల మేరకు, సింగూర్ జలాశయం భద్రతను కాపాడే విధంగా 520.5 మీటర్ల వరకు నీటి నిల్వను యావరేజ్‌గా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



# లారీ డ్రైవర్ల వేతనాల ఒప్పంద పత్రం అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ నూతన వేతన ఒప్పందం చేసి,నెలసరి వేతనాలు యాజమాన్యం పెంచడం పట్ల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. చిట్యాల లో ఆదివారం నాడు రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కు, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ మధ్య చర్చలు జరిపి నూతన ఒప్పందం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లకు నెలకు 2250 రూపాయలు ఉన్న వేతనాలపై అదనంగా ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్లు నగేష్ తెలిపారు .లారీ డ్రైవర్లకు ప్రస్తుతం ఉన్న రేట్లపై భత్తా నాన్ లోకల్ ట్రిప్పుకు 30 రూపాయలు,లోకల్ ట్రిప్పుకు 20 రూపాయలు అదనంగా ఇవ్వడానికి మిల్లు యజమానులు పెంచినారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ తరపున చిట్యాల అధ్యక్షులు హన్మంతు, కార్యదర్శి పోలా పెద్దయ్య యజమానుల సంఘం నాయకులు పందిరి శ్రీనివాసులు ఉండగా, సిఐటియు



జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మధ్యవర్తి గా వ్యవహరించగా ,లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొన్ రెడ్డి నరసింహ, కొత్తపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. లారీ డ్రైవర్ల వేతనాలు పెంచడానికి అంగీకరించిన రైస్ మిల్లు యజమానులకు నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్లకు లేదు

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే నీపై రాళ్ల దాడి చేస్తారు..
- రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తే వచ్చిన నిధులను నేను తెచ్చానని జబ్బలు చరుచుకుంటున్నావు...
- అవినీతి చేసే అధికారులు నియోజకవర్గంలో ఉండొద్దనే సాహసం రాజ్ గోపాల్ రెడ్డిది..
- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సంస్థాన్ నారాయణపూర్ మండల నాయకుల హెచ్చరిక...



**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 17.(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పది ఏళ్లు అధికార పార్టీలో ఉండి మునుగోడు నియోజకవర్గానికి ఏమీ చేయలేని నిస్సహాయుడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని అలాంటి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హెచ్చరించారు. ఆదివారం సంస్థాన్ నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ... రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే రాళ్లదాడి చేస్తారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో జరిగిన అభివృద్ధిని, వచ్చిన నిధులను తానే చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మునుగోడు నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్న రాజగోపాల్ రెడ్డిపై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకవైపు రంగాల వారీగా అభివృద్ధి జరగడానికి నిధుల సమీకరణ, మరోవైపు పేద ప్రజల సంక్షేమంపై తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో గంటలు గంటలు సమీక్షలు జరుపుతూ మునుగోడు అభివృద్ధి నమూనాను తయారు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిధి కాదన్నారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సామాజిక కార్యక్రమాలతో ప్రజల ఆధరాభిమానాలు పొందుతున్న రాజగోపాల్ రెడ్డి ని చూసి ఓర్వ లేక పోతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకే అందాలనే కృతనిచ్చేయంతో పనిచేస్తూ రాజ్ గోపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా ఉంటున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో అధికారుల బదిలీలకు డబ్బులు తీసుకున్న హీన చరిత్ర కూసుకుంట్లదని తెలిపారు. కంపెనీల దగ్గర కమిషన్లు తీసుకుని కాలుష్యాన్ని ప్రజలపైకి వదిలిన చరిత్ర కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి, దోనూరి జైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కరెంటోత్ బిక్షపతి నాయక్, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ ఎలిజాల రామచంద్రం, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కడి చంద్రారెడ్డి, సుక్క స్వామి, కోడూరు బిరయ్య, బాలగోని మల్లేష్, పాలగోని వెంకటేష్, వాంకుడోత్ నాను తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షునిగా

- మైల.నరసింహ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** బీజేపీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షునిగా మైల.నరసింహ

బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.నాగం.వర్షిత్ రెడ్డి ప్రకటించిన జిల్లా కమిటీలో చిట్యాల మండలంలోని గుండ్రా%శీ%పల్లి గ్రామానికి చెందిన మైల.నరసింహాను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. గతంలో ఆర్ ఆర్ ఎస్ నేపథ్యం ఉండి బాల్యం నుండి స్వయంసేవక్ గా, ఏబీవీపీ లో నల్లగొండ,వరంగల్,భాగ్యనగర్ లో ఫుల్ టైం వర్కర్ గా పనిచేసి, బీజేవైఎం లో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి గా, జనగామ జిల్లా ఇంచార్జి గా పనిచేస్తూ, నకిరేకల్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ గా బాధ్యతలలో సమర్ధవంతంగా పనిచేయడం జరిగింది ఈ సందర్బంగా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు,నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృత్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో పార్టీ పెట్టిన బాధ్యతను పార్టీ విధానాలు,సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణతో శక్తివంచన లేకుండా పూర్తి సమయం కేటాయించి కార్యకర్తలకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ, అన్ని స్థాయిల్లో అందర్నీ కలుపుకుని సమన్వయం చేస్తూ ప్రజలపక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పరిష్కారానికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిస్థాయిలో పార్టీని సమాయత్తం చేసి అత్యధికంగా పోటీచేసి గెలుపుదిశగా కృషి చేస్తామని తెలిపారు.

# గ్రామానికి ఏ అవసరం ఉన్న నా వంతు కృషి చేస్తా.

- చిట్టిగిద్ద మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి.
- సొంత నిధులతో వీధిలైట్లు పంచాయతీ సెక్రటరీకి అందజేత.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామానికి ఏ అవసరం ఉన్న నా వంతు కృషి చేస్తానని చిట్టిగిద్ద మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి అన్నారు.ఆదివారం మండలంలోని చిట్టిగిద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శికి వీధి లైట్లను మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల దృశ్య గ్రామంలో రాత్రివేళలో వీధి దీపాలకు వల్ల ఇబ్బందులు రాకుండా ఉండాలని నా గ్రామం కోసం వీధి లైట్లను అందజేయడం జరిగిందని చెప్పారు.గ్రామానికి ఈ అవసరం ఉన్న నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.దీనిలో జి.ఆనందం,జి.శ్రీనివాస్,డి. సుధాకర్,వెంకయ్య, తదితరులు ఉన్నారు.



# డాక్టర్ రాంప్రసాద్ సేవలు మరువలేని

తెలంగాణ మస్క్యులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ



**చౌటుప్పల్, ఆగష్టు 17(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ రాంప్రసాద్ అకాల మరణానికి చింతిస్తూ తెలంగాణ మస్క్యులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి కండర క్షీణిత బాధితులు హాస్పిటల్ కి వెళ్లినట్లయితే ఇతర ఏ డాక్టర్ అయినా కండరాల క్షీణిత అంటే వైద్యం చేయడానికి కాస్త సంకోచించేవాళ్లు డాక్టర్ రాంప్రసాద్ మాత్రం కండరాల క్షీణిత వ్యాధిగ్రస్తుల మీద అవగాహన కలిగి ఉన్నారు అవసరం మేరకు వైద్యం చేసేవారు అలాగే సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా సంఘం తరపు నుంచి చౌటుప్పల్ చుట్టూరా ఉన్న కండర క్షీణత బాధితులు అనారోగ్యం బారిన పడి దావకానకి వెళ్ళినట్లయితే ఫీజు తీసుకోకుండానే వైద్య సేవలు అందించేవారు అంతటి గొప్ప వైద్యులు మానవతావాది డాక్టర్ అని తెలిపారు తన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.....

# తెలంగాణమట్టిపౌరుషానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**క్రైమ్ మిర్రర్ అమనగల్లు:** కల్వకుర్తి నియోజకవర్గం ముద్విన్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీనేత జాతీయబీసీకమిషన్ మాజీ సభ్యుడుతల్లోజు ఆచారితో కలిసి బీజేపీ రాష్ట్రఅధికార ప్రతినిధి తుల్ల వీరేందర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.సమానత్వం సమాజ శ్రేయస్సుకు ఉత్తమమని బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కోసం మొఘల్ వలసవాదుల ఆధిపత్యానికి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనేక అణిచివేతల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది విగ్రహ ప్రతిష్టాపన బహుజనుల ఆత్మగౌరవానికి అద్దంపట్టడమే కాకుండా సర్వాయి పాపన్న త్యాగాలు ఆశయాలను భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది కొనియాడారు



# యూరియా కోసం ఎందుకీ హైరానా?

## రైతుల అవగాహన రాహిత్యమా, ప్రభుత్వాల వైఫల్యమా - ప్రత్యామ్నాయం లేదా?





**అనంతపూర్, ఆగష్టు 17(క్రైమ్ మిర్రర్):** భారతీయ వ్యవసాయ రంగాన్ని నేటికీ తీవ్రంగా వేధిస్తున్న సమస్య యూరియా కొరత. ప్రతి సారి సీజన్ వచ్చిందంటే చాలు రైతులు ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ సహకార కేంద్రాల ముందు కిలోమీటర్ల మేర క్యూలో నిలబడి, రాత్రంతా మెలకువలగా ఉండి యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి, ఇది ఇప్పటి సమస్య కాదు ప్రతి సారి పునరావృతం అయ్యే పరిస్థితి. ఇది కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు, దేశ ఆహార భద్రతకు, ఆర్థిక స్థితిగతులకు, పర్యావరణానికి పెనుముప్పుగా పరిగణించబడే సమస్యగా మారింది. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే భూమిలో జీవ కణాలను క్షీణింపజేసే, మట్టిని నిస్సారంగా మార్చి నీటిని కలుషితం చేసి, గాలిని విషపూరితం చేసే యూరియాకి ఎందుకంత డిమాండ్? ఇది రైతు అవగాహన లోపమా? లేక ప్రభుత్వాల విధాన వైఫల్యమా?

### యూరియాకు అంత డిమాండ్ ఎందుకు?

భారతదేశంలో యూరియా వినియోగం ఏటా 350 లక్షల టన్నులకుపైగా ఉంది. అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. రైతుల దృష్టిలో యూరియా లేకుండా వ్యవసాయం సాగదనే అపోహ బలంగా పాతుకుపోయింది. దీనికి ముఖ్య కారణాలు. యూరియా సబ్సిడీ వల్ల చాలా చౌకగా లభించడం.సులభంగా దొరకడం.పంట పచ్చగా మెరిసేలా "తక్షణ ప్రభావం" చూపడం వంటివి రైతుకు యూరియా వైపు ఆసక్తి చూపేలా చేస్తున్నాయి,అయితే శాస్త్రీయంగా చూస్తే రైతు వేసిన యూరియాలో కేవలం 35-40% మాత్రమే మొక్కలు గ్రహిస్తాయి. మిగతాది గాలిలో ఆవిరైపోయి గాలికాలుష్యానికి కారణమవుతుంది, లేదా భూగర్భ జలాల్లో కలిసి నీటిని కలుషితం చేస్తుంది.

దీని ఫలితంగా భూమి సారం తగ్గిపోవడం,పంట నాణ్యత క్షీణించడం,గ్రీన్‌హౌస్ గ్యాస్‌ల ఉద్గారం పెరగడం వంటివి జరుగుతాయి. భూగర్భ జలాల్లో నైట్రేట్ పెరగడం వలన పిల్లల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి ఆరోగ్య సమస్యలు రావడం కూడా జరుగుతుంది .

### రైతుల అవగాహన రాహిత్యం

రైతులలో ఒక తప్పుడు అపోహ బలంగా పాతుకుపోయింది ఎక్కువ యూరియా వాడితే ఎక్కువ దిగుబడి వస్తుందని

కానీ వాస్తవం ఏమిటంటే..యూరియా అధిక మోతాదు వాడటం వల్ల మొక్కలు బలహీనంగా మారుతాయి,చీడపీడల బెడద పెరుగుతుంది,మార్కెట్‌లో పంట నాణ్యత తగ్గుతుంది. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన లేక రైతులు యూరియాపైనే ఆధారపడుతున్నారు. ఇది దీర్ఘకాలంలో రైతుకూ, పుడమికీ హానిని కలుగ చేస్తుంది.

### ప్రభుత్వాల వైఫల్యం

యూరియా సమస్యలో రైతు తప్పు ఒక్కటే కాదు. ప్రభుత్వాల తప్పిదాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. సబ్సిడీ అసమతౌల్యం: యూరియాకు భారీ సబ్సిడీ ఇచ్చి క డి ఏ పి, యం ఓ పి, మైక్రో న్యూట్రియంట్స్ వంటి సబ్సిడీ ఇవ్వకపోవడం

### అవగాహన లోపం:

సంతులిత ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించడంలో విఫలం కావడం



### ప్లానింగ్ లోపం:

ప్రతి సీజన్‌లో యూరియా కొరత ఉంటుందని ముందుగానే తెలిసినా సరైన చర్యలు తీసుకోలేకపోవడం.

రాజకీయ ప్రయోజనం: యూరియా సబ్సిడీని ఓట్ల కోసం వాడుకోవడం, దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రణాళిక చేయకపోవడం. ప్రతి ఏడాది ప్రభుత్వం యూరియా సబ్సిడీ కోసం 1.5%-%2 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఈ డబ్బు రైతు శిక్షణ, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహానికి వెచ్చిస్తే దేశం సుస్థిర వ్యవసాయ దిశగా ముందడుగు వేస్తుంది.

### యూరియాకు ప్రత్యామ్నాయాలు

నానో యూరియా ఒక్క లీటర్ నానో యూరియా సలభై ఐదు కేజీల యూరియా బస్తాకు సమానం. దీని ద్వారా రవాణా, నిల్వ సమస్యలు తగ్గుతాయి. ఖర్చు తక్కువ, ఫలితం మెరుగ్గా ఉంటుంది. జీవ ఎరువులు అజటోబాక్టర్, ఫాస్ఫరస్ సొల్యూబుల్ బ్యాక్టీరియా, మైకోరైజా, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివి వాడటం వలన నేల సారం పెరిగి, పంట నాణ్యత మెరుగవుతుంది. సేంద్రియ ఎరువులు గోమూత్రం, గో ఆధారిత ఎరువులు, వర్మీ కంపోస్ట్, బయో మాన్యూర్స్. నేలలో సేంద్రియ పదార్థం పెంచి దీర్ఘకాలిక సారాన్ని నిలబెడతాయి. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ రసాయన, జీవ, సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వాడితేనే సుస్థిర వ్యవసాయం సాధ్యం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాలా మంది రైతులు నానో యూరియా, జీవ ఎరువులు వాడి మెరుగైన ఫలితాలు పొందుతున్నారు.

### భవిష్యత్ తరాల కోసం బాధ్యతగా ఉండడం అవసరం

ప్రతి సీజన్ లో యూరియా కోసం క్యూల్లో నిలబడటం రైతు సమస్యకు పరిష్కారం కాదు. రైతు దృష్టిలో ఎక్కువ యూరియా ఎక్కువ దిగుబడి అనే అపోహను పోగొట్టాలి. ప్రభుత్వాలు యూరియా సబ్సిడీని క్రమంగా తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలి. యూరియా సమస్య రైతు సమస్య మాత్రమే కాదు, భూమి, పంట, పర్యావరణం, భవిష్యత్ తరాల ఆరోగ్య సమస్య కూడా. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించాలంటే రైతులు ప్రభుత్వం, వినియోగదారులందరూ కలిసి జీవ, సేంద్రియ వ్యవసాయ దిశగా అడుగులు వేయాలి. ఇది కేవలం అవసరం మాత్రమే కాదు భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవితానికి అందరి బాధ్యత. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు




## రెడ్డి సామాజిక వర్గంలో 90% పేదవారే ఉన్నారు

- ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జంతర్ మంతర్ వద్ద ధర్నాకు బయలుదేరిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఆగస్టు 17 (క్రైమ్ మిర్రర్) :** రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టె%శీ%గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమానికి పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో డిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న వారిలో 90% పెదవారే ఉన్నారని, వారి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

## గణేష్ మండపానికి కర్ర పూజ నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో వినాయక చవితి ఉత్సాహాల గురించి 27 వినాయక మండపాలకు ఆదివారం కర్ర పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, గణేష్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, అశ్విత్, నందు, రిత్విక్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం

- 25న ఇంద్రపార్క్‌లో ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష
- బీసీలు ఐక్యంగా హాజరుకావాలని పిలుపు
- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

**మిర్యాలగూడ, ఆగస్టు 17 (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఒత్తిడి తేవడమే లక్ష్యంగా ఈనెల 25న హైదరాబాద్ ఇంద్రపార్క్‌లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు విస్తృత మద్దతు ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడలో స్థానిక బిసి యువజన నాయకులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ల విషయానికి వస్తే అన్ని రాజకీయ పార్టీలు నిత్యం బీసీ జపం చేస్తూ మాయమాటలు చెబుతున్నాయి. కానీ వాస్తవానికి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. నిజమైన ప్రేమ ఉంటే రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఏ పార్టీ బీసీ అభ్యర్థికి అవకాశం ఇస్తుందో చూద్దాం" అన్నారు. ఆర్.కృష్ణయ్య జీవితమంతా బీసీల సాధికారత కోసం కృషి చేశారని, 70 ఏళ్ల వయసులోనూ మళ్లీ దీక్షకు పూనుకోవడం బీసీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు. బీసీలు ఒక్కటై "ఊరుకో బండి"తో 25న హైదరాబాద్ చేరుకుని ఇంద్రపార్క్ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలకల మురళి యాదవ్, గంగాధర్, రాయంచు నరసింహ, నరేష్, సతీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మాన్యం భూములపై మందకృష్ణ మాదిగ కి వినతి పత్రం దేవరకొండ దళితులు

**దేవరకొండ టౌన్ ఆగస్టు 17 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ గ్రామ శివారులో సర్వే నం 346 లో బాల్వత ఇనాం మాన్యం దళితుల భూములు కబ్జా కు గురవుతున్నాయని దేవరకొండ దళిత నాయకులు మందకృష్ణ మాదిగ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొట్ట విజయ్ మాట్లాడుతూ.. దేవరకొండ సర్వేనెంబర్ 346 లోని భూములు నిజాం దొరలు దళితులకు బతుకు దేవురు కోసం ఇవ్వగా గత 70 సంవత్సరాలనుండి నుండి కస్తూలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూములకు ఇప్పుడు వాటి విలువ పెరగడంతో వాటిపై దేవరకొండ అగ్రకుల వర్ణాల వారు, మాజీ సైనికులు ప్రజాప్రతినిధులు, అధికారుల అండ దండలతో కబ్జాలతో పాల్పడుతూ. మా పొట్ట కొడుతున్నారని. ఈ విషయంపై కలెక్టర్ కి ఆర్డీవో ఎమ్మార్వో కి విన్నవించుకున్నప్పటికీ విచారణ చేయకుండా సమస్యను జాప్యం చేశారని ఈ రియల్ వ్యాపారుల కబ్జాదారుల ఆగడాలకు అంతు లేకుండా పోయిందని సమస్యలు పరిష్కరించ లేకపోయారని. మాకు న్యాయం చేయాలని దళిత బిడ్డ మందకృష్ణ మాదిగ కి విన్నపించడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై మందకృష్ణ మాదిగ స్పందించి దళితుల పై ఈ అమానుషం సరికాదని ఈ విషయంపై కలెక్టర్ తో మాట్లాడి విచారణ నిర్వహించే దిశగా మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకూరి సుగుణయ్య, పొట్ట చంద్రమౌళి మాతంగి శ్రీను, ఏ డి సత్యం,ఎం రామస్వామి పొట్ట ఆనంద్ అంకూరి ప్రసాద్ అంకూరి శివ పొట్ట విజయ్ మాతంగి శేఖర్ మాతంగి పవన్ పొట్ట ప్రభు మాతంగి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్ర జెండా పుట్టిందే దోపిడీదారుల నుండి ప్రజల్ని విముక్తి చేయడానికి అంతు తీర్చడానికి

- జగదిరిగుట్ట, హనుమాన్ నగర్ లో ఎర్ర జెండా

**కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి మండలం, జగదిరిగుట్ట లోని హనుమాన్ నగర్ లో బస్తీ లో కూకట్ పల్లి శాఖ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ జెండా ఎగరావేశారు. ఈ జెండా ను కూకట్ పల్లి శాఖ కార్యదర్శి ఈ ధర్మారావు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొని వారు మాట్లాడుతు ఎర్ర జెండా పుట్టిందే దోపిడీ దారుల అంతు తేల్చడం కోసమే అని ప్రజలు, కార్మికులు ఎర్ర జెండా కు మద్దతుగా ప్రజా పోరాటాలలో పాల్గొని మన హక్కులను మనం కాపాడుకుందాం అని అన్నారు. ప్రజల వద్దకే సిపిఎం వస్తుందని అన్నారు. మీ సమస్యలను పోరాటాలు చేసి పరిష్కారం అయ్యేవరకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఇలాంటి సమస్యలు ఉన్న ఎర్రజెండా నాయకత్వానికి చెప్పాలని వాటి పరిష్కారం కోసం పరిష్కార మార్గాలను పోరాటాల రూపంలో పరిష్కారం చేసుకుందామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేని వాళ్లకు ఇవ్వాలని లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి కలెక్టర్ ఆఫీస్ నందు ధర్నా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాట్లాడారు. తదనంతరం ట్రాన్స్ఫారం పక్కన ఉన్నటువంటి చెత్త తో కూడిన మట్టి కుప్పలను శ్రమ ధానం ద్వారా తొలగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కూకట్ పల్లి శాఖ కార్యదర్శి పి ధర్మారావు, మండల కమిటీ సభ్యులు ఎస్ రెడ్డి రంగారెడ్డి, కృష్ణారావు, రాము, జోగారావు బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సుంకిరెడ్డి-మొబైల్ హెల్త్ క్యాంప్ కి విశేష స్పందన

**అమనగల్లు క్రైమ్ మిర్రర్:** ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినమొబైల్ హెల్త్ క్యాంప్ నుసందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు%డూూఖ-జూూ%సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలోభాగంగా ప్రతి గ్రామానికిప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవల ద్వారా ముందుకు వెళ్తున్నామనిఅందులో భాగంగానే ఈరోజు ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో మా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడిహబ్ వారి మొబైల్ క్లినిక్ ద్వారా ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని దాదాపు గ్రామపంచాయితీలోని 400 మందికి పైగా ఉచిత ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, మా ఈక్యాంప్‌లో %జశీఎజూశ్రీవ్వవ దీశ్రీశీశీస ్రాఆవ్షీబతీవ (జధీూ%), క్రియాటినిన్ యూరియా బిలిరుబిన్ కొలెస్ట్రాల్ కాల్షియంగ్లూకోజ్ వంటి ముఖ్యమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని,స్థానిక ప్రజలలో ఆరోగ్యం పై పెద్ద ఎత్తున అవగాహన పెంపొందించడమే,కాకు%శీ% డా టెస్టుల ఫలితాల ప్రకారం వైద్యులు అందించే ముఖ్యమైన సలహాలు,సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయనివ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించివాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం మా ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేస్తూఇంత పెద్ద ఎత్తున మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలుఉపయోగించుకున్నగ్రామస్తులకుధన్యవాదాలు తెలుపుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని



పేర్కొన్నారుస్థానిక నాయకులు మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమాన్ని మా మేడిగడ్డ తండా నుండిప్రారంభించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూమా తండా ప్రజలకు ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్షలను ఉచితంగా అందించిప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూఆరోగ్యవంతమైన గ్రామంగా అభివృద్ధి చెందేందుకు ఇంత గొప్ప తోడ్పాటును అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఎప్పటికీ గుర్తుపెట్టుకుని తోడుగా ఉంటామని తెలియజేశారుకార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములుఉప సర్పంచ్ మల్లేష్ పురుషోత్తం చంద్రు మల్లేష్,నవీన్,తావ్ నాయక్ తక్రియటాఖ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# 42% రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదు"

**తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గోదా కృష్ణ కళ్యాణ మండపం నిండా బీసీ యువతతో మార్మోగింది. 'బీసీ యువ గర్జన' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం జాతీయ బీసీ యువసేన అధ్యక్షుడు పెచ్చేటి మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సమన్వయకర్తగా గాజుల రామారాం కార్పొరేటర్ రవుల శేషగిరిరావు వ్యవహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది బీసీ యువత తరలి వచ్చి, తమ హక్కుల కోసం గళమెత్తారు. సభలో బీసీ కుల వృత్తులను ప్రతిబింబించే పాటలు, బీసీ హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా రచించిన గీతాలు ప్రజలను కట్టిపడేశాయి. బీసీ గాయకుల ప్రదర్శనలు సభలో ఉత్సాహం నింపాయి.




**"ధర్నాలతో కాదు, చట్టబద్ధమైన ప్రక్రియలతోనే రిజర్వేషన్లు సాధ్యం"**

సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ గత 19 నెలలుగా బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం తప్పుడు విధానాలను అవలంబిస్తూ మోసం చేస్తోంది. జనతర్ మంతర్ వద్ద ధర్నాలతో ప్రయోజనం లేదు. రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన మార్గాల ద్వారానే రిజర్వేషన్లు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓల ఆధారంగా ఏర్పడిన కమిషన్‌లు న్యాయస్థానాల్లో నిలబడవని ఆయన పేర్కొన్నారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన కమిషన్‌లు కాకుండా తాత్కాలికంగా నియమించిన కమిషన్‌ల సిఫారసులు చెల్లవు. న్యూఢిల్లీ లో ధర్నాలు పెట్టడం, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు ఇవ్వడం కాలయాపన తప్ప అసలు పరిష్కారం కాదు అని డా. వకుళాభరణం విమర్శించారు.

**యువతే మార్పుకు బాట**

బీసీ యువత ఉద్యమిస్తే సాధించలేనిది ఏమీలేదు. హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు రావాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారతకు యువతే మార్గదర్శి అని డా. వకుళాభరణం పిలుపునిచ్చారు.

**రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల హెచ్చరిక**

బీసీ యువ గర్జనలు ఇక్కడితో ముగియవు. రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో భారీ ఉద్యమాలను చేపడతాం. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదు అని ఆయన గర్జించారు.

**ఏకతాటిపైకి వచ్చిన బీసీ సమాజం**

ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వందలాది బీసీ యువత ఏకస్వరంతో నినాదాలు చేస్తూ సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. "మా హక్కులు %-% మా రిజర్వేషన్లు", "42% సాధించాలి %-% వెంటనే అమలు చేయాలి" వంటి నినాదాలు ప్రత్యేక ఉత్సాహాన్ని తెచ్చాయి. బీసీల హక్కుల సాధన కోసం నిర్వహించిన ఈ 'బీసీ యువ గర్జన' కేవలం ఒక సభగాక, భవిష్యత్తులో పెద్ద ఉద్యమాలకు నాంది పలికే చరిత్రాత్మక వేదికగా నిలిచింది.

# ఎల్లమ్మబండ లో స్మశానవాటికల సుందరికరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోగల హిందు, క్రిస్టియన్ స్మశానవాటిక లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేసి గ్రేవీయర్డ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రిస్టియన్ స్మశానవాటికలో చెట్లు పెట్టి అందరికరించాలని యూబిడి అధికారులకు తెలిపారు. అలాగే హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, సిట్టింగ్ గ్యాలరీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా వాచ్ మాన్ రూమ్, పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి.ఇశ్రాయిల్, ఎం.సత్యరాజు, ఎం.దేవదాస్, సుమన్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్, యూబిడి సూపర్వైజర్ నాగ రాణి తదితరులు పాల్గొన్నారు.

# హలో హైదరాబాద్ స్పోర్ట్స్, ఈవెంట్స్ ఆధ్వర్యంలో 3కే హ్యాండ్లూమ్ శారీ వాక్ లో పాల్గొన్న ప్రేమ కుమార్ దంపతులు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 17 (క్రైమ్ మిర్రర్) :** హలో హైదరాబాద్ స్పోర్ట్స్, ఈవెంట్స్ కమిటి లక్ష్మీ ఆధ్వర్యంలో 3కే హ్యాండ్లూమ్ శారీ వాక్ లో ప్రేమ కుమార్ దంపతులు పాల్గొని కూకట్‌పల్లి లోని జెఎన్‌టియు వద్ద ప్రారంభమై ఫోరం మాల్ వరకు ఘనంగా హ్యాండ్లూమ్ శారీ వాక్ నిర్వహించారు. మన దేశ హస్తకళల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమం జరిపారు. ఈ వేడుకలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సతీమణి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని హస్తకళాకారుల కష్టాలు గుర్తించి వారిని ఆదరించాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ "చేనేత వస్త్రాలు మన సంప్రదాయం, సంస్కృతి, గౌరవానికి ప్రతీకలు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ప్రోత్సహిస్తేనే స్థానిక కార్మికులకు ఉపాధి లభిస్తుంది, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు. అందరూ సంప్రదాయ శారీలతో నడిచి చేనేత వస్త్రాల అందాన్ని ప్రదర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ప్రేమ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయలక్ష్మి జెఎన్‌టియు ఆడిటోరియంలో దీప ప్రజ్వలన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హ్యాండ్లూమ్ వస్త్రాల ప్రాముఖ్యత, చేనేత కార్మికుల కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అనేక మంది స్థానిక మహిళలు, యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## బీజేపీ నల్లగొండ జిల్లా కోశాధికారిగా కాసాల జనార్దన్ రెడ్డి.



**చండూరు, క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కమిటీలో చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాసాల జనార్ధన్ రెడ్డిని జిల్లా కోశాధికారిగా నియమించిన సందర్భంగా జనార్ధన్ రెడ్డి స్థానిక చండూరు కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకంతో జిల్లా కోశాధికారిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. గంగిడి మనోహర్ రెడ్డి కి అలాగే జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డికి మరియు తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం దిశగా పనిచేస్తూ, నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బెల్జియం దేశంలో ఆకట్టుకున్న చిన్ని కృష్ణయ్య

**కృష్ణాష్టమి వేడుకల్లో కన్నయ్య వేషధారణలో రియాన్ మిహిరాన్**



**అనంతపురం, ఆగష్టు 17(క్రైమ్ మిర్రర్):** బెల్జియంలో నివసిస్తున్న భారతీయులు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణ వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. ఈ నేపథ్యంలో జనగాని భారత్వాజ్, శ్వేత దంపతుల కుమారుడు రియాన్ మిహిరాన్ కు కృష్ణుడు వేషధారణ వేసి బెల్జియం దేశంలో సందడి చేశారు. విదేశాల్లో ఉన్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు చేరవేయడం మనందరి బాధ్యత. శ్రీకృష్ణుని లీలలు, ఉపదేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని వారి తల్లి తండ్రిలు తెలిపారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ జరుపుకున్నారు ముత్యాలమ్మకు ప్రజలు బోనాలు సమర్పించుకున్నారు. అమ్మవారి దీవెనలు అందుకున్నారు



# ఘనంగా వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన చిన్ననాటి స్నేహితులు**




**కూకట్ పల్లి, ఆగస్టు 17 (క్రైమ్ మిర్రర్) :** సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో చల్లారం వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు క్రైమ్ మిర్రర్ దినపత్రిక విలేఖరి పంతం వెంకటేశ్వర్లు, ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాల క్రితం ఓకే పాఠశాలలో విద్యను అభ్యసించి వేరు వేరు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ వెంకట్ రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలో బాల్య మిత్రులందరికీ కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. జన్మదినం సందర్భంగా బాల్య మిత్రులందరము కలవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. వేరువేరు ప్రాంతాలలో ఉన్న కనీసం సంవత్సరానికి ఒకసారి అందరూ కలిసి సాధక బాధకాలు, కష్టసుఖాలు తెలుసుకోవచ్చునని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మిత్రులందరికీ వారికి సహాయపడవచ్చు అని అన్నారు. గతంలో అనారోగ్య కారణంగా ఒక మిత్రుడు పరమపదిస్తే పదవ తరగతి చదువుకున్న వారందరూ స్పందించి అతని కుటుంబ సభ్యులకు ఆదుకునే ప్రయత్నం చేసామని అన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలో సురేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో మహాత్ముని విగ్రహం ధ్వంసం

**ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆగ్రహం**

**దుండగులను కఠినంగా శిక్షించాలని సీఐ కు ఫిర్యాదు**





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి పట్టణంలోని ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు మాట్లాడుతూ అహింస సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో అగ్ర భాగాన నిలిచి దేశ ప్రజలందరిని ఏకం చేసి బ్రిటిష్ వారిని వెళ్లగొట్టిన జాతిపిత విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. మహాత్మాగాంధీ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు గాంధీ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని కోరుతూ సీఐ నాగార్జునకు ఫిర్యాదు చేశారు. మహాత్మాగాంధీ విగ్రహం ధ్వంసంపై ఆర్యవైశ్య సంఘాల నాయకులు చేసే ఆందోళనకు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మద్దతు తెలిపారు. గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేయడంతో పాటు ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, మండల అధ్యక్షుడు గంధం ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంప శ్రీనివాస్, అదనపు ప్రధానకార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, సభ్యులు సంబు ముత్యాలు, కొండూరు కృష్ణయ్య, గంప వెంకటేష్, గందే రవి, శ్రీనివాస్, కలిమిచర్ల గోపాల్, కల్వ ఆంజనేయులు, జూలూరు వీరేష్, రామ్మోహన్, గుబ్బ కిషన్, సంబు తరుణ్, కంది ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ ఏజెన్సీస్ లో టాటా సోలార్ సేవలు ప్రారంభం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** సాయి దుర్గ కమర్షియల్ కాంప్లెక్స్ షాప్ నెం 132 లో 10 సంవత్సరాల క్రితం ప్రారంభమైన మహావీర్ ఏజెన్సీస్ మల్టీ వాటర్ ప్యూరిఫైయర్స్ మరియు సాఫ్ట్నర్లు షాప్ లో నూతనంగా టాటా సోలార్ సేవలను ప్రారంభించారని ఆ కంపెనీ ప్రొప్రైటర్ మాదగోని అరుణ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో వాటర్ ప్యూరిఫైయర్ సేవల్ని అందించి కస్టమర్ల మన్నన పొందినటువంటి మహావీర్ ఏజెన్సీస్ వంటి కంపెనీ నుండి టాటా సోలార్ సేవలు వస్తుండడంతో కస్టమర్లు హర్షం వ్యక్తం చేస్తున్న ట్లు తెలిపారు. ఈ సోలార్ సిస్టమ్స్ 1%ఖు౦% నుండి 100 %ఖు౦% వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డొమెస్టిక్ 3%ఖు౦%సోలార్ కు 2.25 లక్షలు కాగా ఇందులో 78000/- రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ పొందే అవకాశం ఉందన్నారు. కాబట్టి కస్టమర్లు త్వరితగతిన ఈ సోలార్ ప్యానల్స్ ను ఫిట్ చేసుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడగలరని వారు కోరారు. కస్టమర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవ అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని సంస్థ ప్రొప్రైటర్ మాదగోని అరుణ తెలిపారు. వివరాలకు 98858 66089 కు సంప్రదించాలని తెలిపారు.





# బండకొత్త పెల్లి గ్రామంలో బోనాల పండుగలో అపశృతి



గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలంలోని బండకొత్త పెల్లి గ్రామంలో విషాదంగా మారాయి. ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిర్వహించే బోనాల ఉత్సవాల్లో గ్రామస్తులు వాహనాలను అలంకరించి, ఊరంతా ముత్యాలమ్మ ఆలయానికి ప్రదక్షిణ చేస్తూ మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా ఉంది. ఈసారి కూడా అదే ఉత్సాహంతో కార్యక్రమాలు కొనసాగుతున్న సమయంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గుడి చుట్టూ ట్రాక్టర్లు తిప్పుతున్న క్రమంలో ఒక్కసారిగా పక్కనే ఉన్న జనాల మీదికి ట్రాక్టర్ దూసుకెల్లడంతో రామగిరి శ్రీరాములు(52) ఏళ్ల వ్యక్తిని ఢీకొట్టింది. దురదృష్టవశాత్తు ఆయన అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదాన్ని చూసిన గ్రామస్తులు ఒక్కసారిగా షాక్కు గురై, అక్కడికక్కడే పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మృతుడి బంధువులు ట్రాక్టర్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో జనగామ ఆస్పత్రికి తరలించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుడి కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపించగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రతి సంవత్సరం ఆనందంగా, భక్తి భావంతో జరిగే బోనాల వేడుకలు ఈసారి ప్రాణహాని కలిగించడంతో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## శివన్నగూడెంలో ఘనంగా ఊర బోనాలు



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- మండలంలోని శివన్నగూడెం నందు ఊర ముత్యాలమ్మ బోనాలను, గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామస్తులు అందరూ కలిసి సాంప్రదాయంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరంతా ఊరేగింపు నిర్వహించగా, యువత నృత్యాలతో అందరిని అబ్బురపరిచారు. అమ్మవారి పునకాలతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామపెద్దలు, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండి, అన్నదాతకు అమ్మవారు తోడుగా ఉండాలని ప్రార్థించారు. బోనాల సందర్భంగా డప్పు వాయిద్యాలు, హరికథలు, జానపద నృత్యాలు ప్రజలను ఎంతగానో అలరించాయి. గ్రామస్తులు ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు.

# అనారోగ్యంతో మరణించిన పోలీస్ జాగిలంకి అంతిమ వీడ్కోలు




నల్లగొండ(క్రైమ్ మిర్రర్):- నేరపరిశోధనలో సాటిలేని జాగిలం, వాసన పసిగట్టిందంటే వదిలిపెట్టని నైజం, అనేక కీలక కేసులలో నేరస్థులను డిటెక్ట్ చేసి, పోలీస్ శాఖకు వెన్నుదన్నుగా నిలిచి, దాదాపు 12 సంవత్సరాల కాలంపాటు విధి నిర్వహణలో విశేష సేవలు అందించి, అనారోగ్య కారణంగా ఆదివారం మరణించడం, చాలా బాధాకరమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న, పోలీస్ జాగిలం పింకీ అనారోగ్యంతో బాధపడుతూ, ఆదివారం తుదిశ్వాస విడిచింది. 2014 సంవత్సరంలో ఐఐటీ మొయినాబాద్లో 9 నెలల పాటు, డాగ్ హ్యాండ్లర్ నాగరాజుతో పాటు శిక్షణ పొంది, శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.

### పింకీ సాధించిన ఘనతలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధినిర్వహణలో భాగంగా, నల్లగొండ వన్టౌన్ పరిధిలో బొట్టుగూడలో, ఒక వ్యక్తిని ముక్కలు ముక్కలుగా చేసి పలు చౌరస్తాలలో తల, మొండెం, వేరు చేసిన సంచలన హత్య కేసులో కీలకమైన పాత్ర పోషించింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో జూలకంటి ఇంద్రరెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన, ఒక కోటి నలభైలక్షల రూపాయల చోరీ కేసులో, గంటల వ్యవధిలో నిందితుల జాడలను తెలిపింది. గుండాల మండలంలోని వంగాల గ్రామంలో, ఒక వ్యక్తిని చంపి బావిలో పడవేసిన వారంరోజుల తరువాత, ఈ డాగ్ తోనే అన్వేషణ చేయ్యడంతో నిందితుల ఇండ్లలోకి వెళ్లి పసిగట్టింది. ఇలా పింకీ విధి నిర్వహణలో చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా కొనియాడారు.దవిధి నిర్వహణలో అనేక సేవలు అందించిన పింకీ జాగిలం భౌతిక కాయానికి, జిల్లా ఎస్పీ సూచనల మేరకు, అడిషనల్ ఎస్పి రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి, అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, ఆర్.యస్ఐ రాజీవ్, డాగ్ హ్యాండ్లర్ నాగరాజు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది కరుణాకర్, సంపత్, సతీష్, గోపాల్, మహేంద్ర, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు




దేవరకొండ(క్రైమ్ మిర్రర్):- దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డిని, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతినేని సంజీవ రెడ్డి, జటావత్ తండా మాజీ సర్పంచ్ సుశీలలక్ష్మణ్ నాయక్ లు, ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు తీసుకున్న సీఐని శాలువాతో సన్మానించారు. అనంతరం దేవరకొండలోని వాతావరణ పరిస్థితిని, రాజకీయ పరిస్థితులపై, పలు అంశాలపై చర్చించుకున్నారు. ప్రజలకు శాంతి భద్రతలను అందించే పోలీస్ డిపార్ట్మెంట్ ను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రాత్రిపగలు, పండగా పబ్బాలు అనే తేడా లేకుండా ప్రజల రక్షణ కోసం, పోలీసులు చేస్తున్న శ్రమను వెలకట్టలేమన్నారు. లాఅండ్ఆర్డర్ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీసులు ఉన్నది ప్రజల కోసమేనని సీఐ అన్నారు.

# అత్యవసర రోడ్లకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలి



గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రోడ్డును అభివృద్ధి పరచాలని నల్లగోప్పుల హరీష్గౌడ్ కోరారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లుకు కార్పొరేషన్ అధికారులు తాత్కలిక మరమ్మత్తులు చేపట్టిన సమస్యకు శాశ్వత పరిష్కారం రాలేదన్నారు. దీంతో ఈ దారి గూండా ప్రయాణించాలంటే స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార్నారు. ఈ రోడ్డు ఆర్మీ ఆదీనంలో ఉండడంతో ఎటువంటి పరిష్కారం లభించడం లేదన్నారు. స్థానిక నాయకులు, కార్పొరేషన్ అధికారులు చొరవతో అనేకమార్లు ఈ రోడ్డుని తాత్కలిక మరమ్మత్తులు చేయించినప్పటికి ఎటువంటి లాభం చేకూరడం లేదన్నారు. బీజేపీ నాయకులు ఇది వరకు పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని మకోకసారి బీజేపీ నాయకులు ఈ సమస్యని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి ఆర్మీ ఆదీనంలో ఉన్న ఈ రోడ్డును కార్పొరేషన్కి కేటాయిస్తే దీన్ని 100 ఫీట్ల రోడ్డుగా చేపించి ప్రజా అవసరాల దృష్ట్యా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

# ప్రణవభక్త సమాజం... నూతన భవనం...

గండిపేట్(క్రైం మిర్రర్):అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ(హైందవనగర్) ప్రణవ భక్త సమాజం నూతన భవన నిర్మాణానికి ఆదివారం ఉదయం శంకుస్థాపన జరిగింది. పండితుల పేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో భవన నిర్మాత దాత కోలన్ జైపాల్రెడ్డి దంపతులతో పాటు ప్రణవ భక్త సమాజం బాధ్యులు మోంద్ర నర్సింహ్మ, పుస్తకాల అశోక్, హరినాథ్, ప్రధాన సలహాదారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నారగూడెం మల్లారెడ్డి, కొమురయ్య, కోలన్ సుభాష్రెడ్డి, మేడం రామేశ్వరరావు, పెంటారెడ్డి, నల్లింగ్ రమేష్, సాబాద విజయ్కుమార్, జయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

